పెట్రేగిపోతున్న మట్టి మాఫియా

విశాలాంధ్ర - పరవాడ: మండలంలో మట్టి మాఫియా పెట్రేగిపోతోంది. కొండలు, గుట్టలు, చెరువులు చివరకు పంట పొలాలను కూడా వదలడం లేదు. ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపి ట్రాక్టర్లు, లారీలతో అక్రమ రవాణాకు పాల్పడుతోంది. ఇప్పటి వరకూ పెదముషిడివాడ, పి.భోనంగి, భరణికం తదితర శివారు గ్రామాల్లో కొనసాగుతున్న మట్టి మాఫియా ఇపుడు కొత్తగా మండల కేంద్రం పరవాడకు విస్తరించింది. పరవాడకు చెందిన కొందరు ఈ మట్టి అక్రమ రవాణాకు తెరతీసారు. గత కొన్ని రోజులుగా పరవాడ ప్రాంతంలో రాత్రి వేళల్లో మట్టిని తవ్వి అక్రమంగా తరలిస్తున్న విషయం వెలుగు చూసింది. ఏపీఐఐసీ భూముల్లోను, చెరువుల్లోను మట్టిని తవ్వేసి లే అవుట్లు, పునాదుల ఫిల్లింగ్‌కు తరలిస్తున్నారు. గత మూడు రోజులుగా పరవాడ ఊర చెరువులో ఈ తవ్వకాలు జరుగుతున్నాయి. అర్ధరాత్రి వేళ మట్టి దొంగలు జేసీబీల తవ్వి రైస్‌మిల్, సినిమాహాలో ప్రాంతాల్లోని ఇళ్ల పునాదులకు ట్రాక్టర్లతో తరలించారు. ఈ మట్టి మాఫియా స్థానిక ఊర చెరువులో మట్టిని ఇష్టానుసారంగా తరలించడంతో పెద్ద పెద్ద గోతులు పడుతున్నాయి. వీటిపై పంచాయతీ పెద్దలు, సంబంధిత శాఖాధికారులు మట్టి అక్రమ రవాణాపై దృష్టి సారించి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

కిటకిటలాడుతున్న ఫిషింగ్ హార్బర్...

వేట ప్రారంభం కావడంతో జోరుగా వ్యాపారం...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సముద్ర వేటే జీవనాధారంగా బ్రతుకుతున్న మత్స్యకారులకు ఉపాధి ప్రారంభమైంది. గత రెండు నెలల పాటు వేట విరామం కావడంతో వెలవెలబోయిన విశాఖ ఫిషింగ్ హార్బర్ ఆదివారం మళ్లీ చేపల వ్యాపారంతో కిటకిటలాడింది. ఈనెల 15వ తేదీ నుండి వేట ప్రారంభం కావడంతో తొలి ఆదివారానికి కొన్ని బోట్లు

హార్బర్‌కు చేరుకో వడంతో మత్స్య సంపద తరలి వచ్చింది. రొయ్యలతో పాటు వివిధ రకాల చేపలు అధిక సంఖ్యలో వేట బాగా కలిసి రావడంతో అటు బోటు యజమానులు బాగా లాభాలు తెచ్చి పెట్టినట్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటు చేపల వేట సాగించిన మత్స్యకారులకు కూడా కాస్త ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. మరోపక్క చేపల వ్యాపారం జోరుగా సాగేందుకు చిరు వ్యాపారాలు చేపలను అధిక సంఖ్యలో వేలం పాటల ద్వారా కొనుగోలు చేసి విశాఖ నుంచి అనేక ప్రాంతాలకు చేపలను రవాణా చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రభుత్వం ఫిషింగ్ హార్బర్‌ను ఆధునీకరిస్తున్నామని గత కొన్ని సంవత్సరాలుగా చెబుతున్నప్పటికీ సరైన సౌకర్యాలు లేకపోవడంతో మురుగునీరుతో కొనుగోలుదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. హార్బర్ లో చేపల వ్యాపారానికి పూర్తిస్థాయి సౌకర్యాలు లేకపోవడంతో వ్యాపారాలు సాగించేవారు పరిశుభ్రత పాటించకపోవడంతో మరింత రోగాలు ప్రబలే అవకాశం ఉందని అనేకమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జగనన్న టౌన్ షిప్ పేరిట మామిడి తోటలు తొలగింపు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనంద పురం మండలం పాలవలస రెవెన్యూ పరిధిలో జగనన్న స్మార్ట్ సిటీ కోసం చేపట్టిన భూసేకరణ గురించి కొన్ని రోజులుగా వివాదాలు నడుస్తున్నాయి. ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం కొంతమంది రైతులు నచ్చక అప్పట్లో కోర్టును ఆశ్రయించారు. వివరాల్లోకెళ్తే పాలవలస రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 83/3 సుమారు 30 మంది రైతులు మామిడి తోట సాగు చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో జగనన్న టౌన్‌షిప్ కోసం ప్రభుత్వం భూసేకరణకు సిద్ధమయింది. దాన్ని రైతులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు ప్రోకెయిన్‌తో వెళ్లి అప్పలకొండ కుమారుడు పాలవలస శంకర్‌కు చెందిన ఎకరా స్థలంలో ఉన్న మామిడి తోటను తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న రైతులు సంఘటనా స్థలానికి చేరుకొని కోర్టులో కేసు ఉండగా భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకోవడం తగదు అని రెవెన్యూ అధికారులను అడ్డుకున్నారు.

మండల తహశీల్దార్ స్పందన

మండల రెవెన్యూ ఆఫీసర్ లోకవరపు రామారావు విశాలాంధ్రతో మాట్లాడుతూ రైతులు పూర్తి ఇష్టంతోనే ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ చేపట్టామని, రైతులు దగ్గర నుంచి దరఖాస్తులు తీసుకున్న తర్వాతే రైతులు యొక్క భూముల్లోకి వెళ్ళామని, చెట్లు తొలగించిన స్థలానికి సంబంధించి కోర్టు పరిధిలో ఎటువంటి కేసులు లేవని తహశీల్దార్ రామారావు తెలిపారు.

టీడీపీ నాయకుల భవిష్యత్ కోసమే బస్సు యాత్ర

విశాలాంధ్ర - నర్సీపట్నం: టీడీపీ నాయకుల భవిష్యత్తు కోసమే బస్సు యాత్ర చేస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఆనాడు 2014 ఎన్నికల్లో హామీలు ఇచ్చి మోసం చేశారని, మళ్లీ హామీల పేరుతో బస్సు యాత్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. కానీ అయ్యన్నపాత్రుడు బస్సు యాత్ర పేరుతో మా పార్టీని, మా నాయకులపై విపరీతమైన విమర్శలు చేశారన్నారు. ఆనాడు 2014 ఎన్నికల్లో 600 హామీలు ఇచ్చి 60 హామీలు కూడా నెరవేర్చలేని దుర్మార్గులు చంద్రబాబు, అయ్యన్నపాత్రుడు అని అన్నారు. టీడీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని దోచుకున్న దోపిడిదారులు చంద్రబాబు, అయ్యన్న పాత్రుడు అని విమర్శించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే వ్యవసాయ రుణాలు భేషరతులుగా మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, దీంతో రైతులు చంద్రబాబును, అయ్యన్నపాత్రుడును నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రుణాలు కాదు పంట రుణాలు మాఫీ అన్నారని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో 98 శాతం హామీలు నెరవేర్చిన దమ్మున్న నాయకుడు జగన్ అన్నారు. ఎంతమంది చంద్రబాబు, అయ్యన్నపాత్రుడు వంటి శాడిస్టులు వచ్చినా మరో 30 సంవత్సరాల పాటు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు.

బలరాముని అవతారంలో జగన్నాథుడు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల జరుగుతున్న శ్రీజగన్నాథస్వామి వారి రథోత్సవంలో భాగంగా ఆరవ రోజైనా ఆది వారం స్వామివారు బలరాముని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పండా చిన్నారావు, నూకరాజు జరుగుబిల్లి శాస్త్రి తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈనెల 29వ తేదీతో ఉత్సవాలు ముగిస్తాయి. ఆరోజున పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

సర్వహిత ట్రస్టు ఆర్థికసాయం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జీవీఎంసీ 85వ వార్డు సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 85వ వార్డు శానిటేషన్ సూపర్వైజర్ చిత్త నాగమణి ఆర్థిక సహాయంతో దిబ్బపాలెంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, ఆరో తరగతి చదువుతున్న విద్యార్థినికి 3 వేల రూపాయలు విలువ చేసే పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మరా మస్తాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జామి గణేష్, కోశాధికారి పొనగంటి కొండలరావు, ట్రస్ట్ ప్రతినిధులు గుదే సుశీల గజేంద్రరావు, పట్టా రామ అప్పారావు, శీరంశెట్టి గోవిందరావు, లక్కరాజు రాము, పొనగంటి వెంకట రమణ, కరణం రామకృష్ణ పాల్గొన్నారు.

కమనీయంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - సింహాచలం: దేశ, విదేశాలతో పాటు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి ఆర్జిత సేవలు ఏఈఓ సూర్య భ్రమరాంబ, పర్యవేక్షకులు పాలూరి నరసింగరావు

పర్యవేక్షణలో కమనీయంగా జరిగాయి. అర్చకులు, వేద పండితులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొన్న భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

యువత ఉద్యోగ అవకాశాలకు కృషి: పుర్రె సురేష్

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం 7 వార్డుల నందు గల పరిశ్రమల నందు మన పార్టీ యువతకు, అభిమానులకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించుట కొరకు, పరిశ్రమ యాజమాన్యాలతో పార్టీ పరంగా పుర్రె సురేష్‌కి సమన్వయ బాధ్యతలను అప్పగించారు. వైసీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, ఏపీ ఎం ఎస్ ఎం ఈ డి సి చైర్మన్ ఆదారి ఆనంద్ కుమార్ ఆదివారం ఆనంద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌ఏ రెహమాన్ తదితరులు పుర్రె సురేష్‌కు బాధ్యతలను అప్పగించారు. యువతకు ఉద్యోగ అవకాశాలకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, వార్డ్ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆమడ దూరంలో వ్యవసాయ మార్కెట్ యార్డు

- ఆదాయం ఎక్కువ.... వినియోగం తక్కువ
- పశువుల అక్రమ రవాణాకు అడ్డాగా మార్కెట్ యార్డు

విశాలాంధ్ర - పాయకరావుపేట: జాతీయ రహదారిని ఆనుకొని మండలంలోని పదాలవాని లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో ఉన్న వ్యవసాయ మార్కెట్‌యార్డు రైతులకు ఆమడ దూరంలో ఉంది. మార్కెట్‌యార్డును ఉపయోగించుకునేందుకు రైతులు ముందుకు రావడం లేదు. అలాగని ఆదాయం ఎక్కువుగా వస్తుంది. మార్కెట్‌యార్డును రైతులు ఉపయోగించుకోకపోగా, పశువుల అక్రమ రవాణా చేసే వారికి అడ్డాగా మారిందని చెప్పవచ్చు. వివరాలిలా ఉన్నాయి. ఇక్కడ ఉన్న మార్కెట్ యార్డు గతంలో యలమంచిలి మార్కెట్ యార్డుకు సబ్ మార్కెట్ యార్డుగా ఉండేది. మార్కెట్ యార్డుకు సంబందించి యలమంచిలికి చెందిన వారికి చైర్మన్ పదవి కేటాయిస్తే, పాయకరావుపేటకు చెందిన వారికి వైస్ చైర్మన్, డైరక్టర్ల పదవులు కేటాయించేవారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గానికి ఒక మార్కెట్ యార్డు ఉండాలనే ఉద్దేశ్యంతో సబ్‌మార్కెట్‌యార్డును మార్కెట్‌యార్డుగా అభివృద్ధి చేశారు. దీంతో ఈ ప్రాంతానికి చెందిన వారికే చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు పదవులు కేటాయించారు. సుమారు 4.85ఎకరాల్లో ఉన్న మార్కెట్‌యార్డు విలువ రూ.10కోట్లు పైమాటే. ఇందులో మౌలిక సదుపాయాలు కూడా కోట్లతో ఖర్చు చేసి ఏర్పాటు చేశారు. అయితే మార్కెట్‌యార్డులో కేవలం పశువులు క్రయ విక్రయాలు తప్ప రైతులు మరే విధంగా ఉపయోగించుకోవడం లేదు. వ్యవసాయ ఉత్పత్తులను రైతు బంధు పథకం ద్వారా మార్కెట్ యార్డులో ఉన్న గోడౌన్‌లో భద్రపరుచుకునే అవకాశం ఉంది. ఇందులో భద్రపరుచుకున్న పంటలకు 70శాతం రుణంగా పొందే అవకాశం ఉన్నప్పటికీ రైతులు ఉపయోగించుకోవడం లేదు. అలాగే రైపనింగ్ ఛాంబర్ ఉపయోగించుకొని అరటి, మామిడి పండ్లు కార్బోహైడ్రేడ్‌తో కాకుండా ఇథలిన్ గ్యాస్ ద్వారా సహజ సిద్దంగా పండించుకునే అవకాశం ఉంది. వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్‌యార్డు ద్వారా క్రయ విక్రయాలు జరుపుకునే అవకాశం ఉంది. పశువులు క్రయ విక్రయాలు చేసుకునేందుకు షెడ్లు, తాగునీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. అయితే మార్కెట్ యార్డు, అందులోకి సదుపాయాలు ఉపయోగించుకునేందుకు రైతులు ముందుకురావడం లేదు. అలాగని వారికి అవగాహన కల్గించే విధంగా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.

ఆదాయం ఎక్కువే...

రైతులు ఉపయోగించుకోవడం లేదని, మార్కెట్‌యార్డు నిరుపయోగంగా ఉందనుకుంటే పొరపాటే. మార్కెట్‌యార్డు వద్ద చెక్‌పోస్టు కూడా ఏర్పాటు చేశారు. మార్కెట్‌యార్డుకు 2022-2023 ఏడాదికి సెస్ రూపేణా రూ.1.48కోట్లు ఆదాయం లభించింది. ఉత్పత్తులకు 0.25శాతం నుండి 2శాతం వరకు సెస్ వసూలు చేస్తున్నారు.

పశువుల అక్రమ రవాణా అడ్డాగా.....

రైతులు ఉపయోగించుకోని వ్యవసాయ మార్కెట్‌ను పశువుల అక్రమ రవాణా దారులకు అడ్డాగా మారింది. పశువుల అక్రమ రవాణాలో పాలు పంచుకునేవారు మార్కెట్‌యార్డు వద్దే తిష్ట వేస్తున్నారు. పగలు, రాత్రిళ్లు సైతం ఇతర ప్రాంతాల నుండి వస్తున్న పశువుల అక్రమ రవాణా వాహనాలను మార్కెట్‌యార్డు వద్ద ఉన్న వారు ఇతర ప్రాంతాలకు పాసింగ్ చేసేందుకు సహకరిస్తున్నారు. మార్కెట్‌యార్డుకు వచ్చే ఆదాయం కంటే పశువుల అక్రమ రవాణాపైనే లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. పశువుల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో సంబందిత అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. పశువులు అక్రమ రవాణా చేసేవారు, జాతీయ రహదారి పెట్రోలింగ్ సిబ్బంది ఒకే చోట అంటే మార్కెట్‌యార్డు వద్దే తిష్ట వేసి ఉండడాన్ని పలువురు తప్పు పడుతున్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలి

అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ: విద్యుత్ రంగ సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వ కుట్రలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై మోయలేని భారం మోపుతోందని, విద్యుత్ ఛార్జీల భారం నానాటికీ పెరిగిపోతోందని సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, టీడీపీ, ఎంసీపీఐ, సీపీఐఎంఎల్ తదితర పార్టీల నేతలు విమర్శించారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై సీపీఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం అఖిలపక్ష రాజకీయ, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నష్టాల సాకుతో ప్రజల నుంచి ముక్కు పిండి ట్రూ అప్ ఛార్జీలు వసూలు చేస్తున్న విద్యుత్ పంపిణీ సంస్థలు తాజాగా మరోసారి గుట్టు చప్పుడు కాకుండా జనంపై మరోసారి భారాన్ని మోపాయని, దాదాపు 15 నెలల కాలంలోనే రకరకాల పేర్లతో మూడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ప్రభుత్వం తాజాగా నాల్గోసారి కూడా భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తాజా ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నెలనెలా ట్రూ అప్ ఛార్జీల విధానాన్ని మే నుంచే అమల్లోకి తీసుకు రావడంతో జూన్ నెలలో ప్రతి వినియోగదారుడికి ఇంట్లో కరెంటు వాడుకోకున్నా షాక్ కొట్టేలా బిల్లులు వచ్చాయని తెలిపారు. ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో యూనిట్ కి 40 పైసలు చొప్పున కొత్త భారాన్ని వినియోగదారులపై మోపి వసూలు చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 1.90 కోట్ల మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నారని, మేలో రాష్ట్రంలో సుమారు 7 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగిందని అన్నారు. మేలో వాడిన విద్యుత్ కు అదనంగా యూనిట్ కు 40 పైసలు చొప్పున డిస్కమ్ లు వసూలు చేయడంతో సుమారు రూ.280 కోట్ల భారం పడిందని చెప్పారు. రాష్ట్రంలో 1.89 లక్షల మందికి ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించి రూ.13,500 కోట్లు వృథా ఖర్చు పెట్టి ఆ సొమ్మును ప్రజల నుంచి వసూలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమవ్వాల్సి ఉందన్నారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉండగా విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ చేపట్టిన ఉద్యమం తరహాలో రానున్న రోజుల్లో వైసీపీ ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధమవ్వాలని అభిప్రాయపడ్డారు. ఈనెల 30వ తేదీన విద్యుత్ సబ్ స్టేషన్లను ముట్టడించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు ఎం.పైడిరాజు, ఎం.జగ్గునాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎ.మహేష్, మూర్తి యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.గోవిందరాజు, సిపిఐ ఎంఎల్ నాయకుడు, వై.కొండయ్య, ఎంసిపిఐ నాయకుడు కె.శంకర్రావు, కాంగ్రెస్ నాయకులు ఎస్.సుధాకర్, కె.చినబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎ.విమల, ఏఐటీయూసీ నాయకులు జీఎస్‌జె అత్యుతరావు, ఎస్‌కె రెహమాన్, ఎం.మన్మధరావు, సీహెచ్ కాసుబాబు, నెయ్యల నాగభూషణం, కూడా వజ్రం, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి జి.రాంబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు, ఇన్సాఫ్ నాయకురాలు ఎంఎ బేగం, పౌర ప్రజా సంఘాల నాయకుడు పి చంద్రశేఖర్, డి.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

గృహాలకు నిప్పంటించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కశింకోట: ఎన్నో ఏళ్లుగా పూర్వీకుల నుండి సాగులో ఉన్న తమ భూమిపై కొంతమంది కన్నుబడి కబ్జాకు పాల్పడాలని చూస్తున్నారని ఎటువంటి పరిస్థితుల్లో తాము ఈ భూమిని వదులుకునేది లేదని గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఒమ్మి గంగు నాయుడు, అన్నారు. ఆదివారం మండలంలో జమాదులపాలెం గ్రామంలో ఉన్న రెండు పాకలు గుర్తుతెలియని వ్యక్తులు అగ్నికి ఆహుతి చేయడమే కాకుండా, సుమారు 52 సెంట్లు స్థలానికి ఫెన్సింగ్ కూడా ధ్వంసం చేయడంతో ఆదివారం బాధితులు నిరసనతో పాటు, గ్రామ సర్పంచ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలని శనివారం అర్ధరాత్రి తమ భూముల్లో ఉన్న పాకలకు నిప్పంటించి, ఫెన్సింగ్ స్తంభాలను ధ్వంసం చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఈ సందర్భంగా గంగు నాయుడు మాట్లాడుతూ జమాదులపాలెం గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 195/1 సుమారు 53 సెంట్లు భూమి తమ పూర్వీకులు నుండి పాకలను వేసుకొని ఉంటున్నామని అయితే గ్రామంలో సూపర్ సర్పంచ్ ఎలాగైనా ఈ భూమి పంచాయతీకి సంబంధించిందని చెప్పి తమ దగ్గర నుండి లాక్కోవాలని చూస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో కూడా న్యాయస్థానంలో కేసు వేసి తమ భూమిని మేము స్వాధీనం చేసుకుంటామని అన్నారు. ఈ విషయాన్ని న్యాయస్థానంతో పాటు పోలీస్ స్టేషన్లో, మంత్రి అమర్నాథ్ దృష్టికి కూడా గ్రామ సర్పంచ్ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వివరించడం జరిగిందని అన్నారు. తగలబెట్టిన పాకలను, ఫెన్సింగ్ స్తంభాలును తొలగించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోకపోతే ఉద్యమిస్తామన్నారు. బయ్యవరం గ్రామ సర్వే నంబర్ 195/1లో 53 సెంట్లు ఒకే కుటుంబానికి చెందిన 36 మంది స్వాధీనంలో ఉందని మీడియా ప్రతినిధులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఒమ్మి వెంకటరమణ, ఒమ్మి అప్పలనాయుడు, ఒమ్మి కొండబాబు, ఒమ్మి బుజ్జి,పల్లా అప్పలనాయుడు, ఒమ్మి శ్రీరామ్ మూర్తి, పల్లా అప్పారావు, పల్లా తలుపులమ్మ, ఒమ్మి కుమారి, పల్లా కాసు, పల్లా పార్వతి, దేముడమ్మ, అప్పయ్యమ్మ, లోవతల్లి తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ పేరుతో విధ్వంసం

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి ఎర్రమట్టి దిబ్బల స్థలాన్ని జనసేన నాయకులు సందర్శించారు. ప్రకృతికి ఇష్టమైన, అందమైన, అరుదైన ఎర్రమట్టి దిబ్బల సమీపంలో భూ సమీకరణ పేరుతో ప్రభుత్వం విధ్వంసం సృష్టించి ప్రజలను మోసం చేసి ప్రకృతిని నాశనం చేస్తుందని భీమిలి సీనియర్ నాయకులు శాఖరి శీను బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉంటున్న ఎర్రమట్టి దిబ్బలు ఉన్న ప్రదేశాన్ని విధ్వంసం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని భారీ సంఖ్యలో ఉన్న చెట్లను తొలగించి భూములను చదును చేసి భూ సమీకరణ పేరుతో ఇల్లు నిర్మాణాలు చేపట్టడం ఎంతవరకు న్యాయమని వీటిని వీఎమ్మార్డీఏకు ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో భీమిలి సీనియర్ నాయకులు ఆర్.కృష్ణయ్య, ఈ ఎన్ ఎస్ చంద్రరావు, మండల నాయకులు తాడివాడ శివకృష్ణ, శంకర్ రెడ్డి, బాలు నాని తదితరులు పాల్గొన్నారు.

జనమంతా జగన్మోహన్ రెడ్డి వెంటే

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అడగకుండానే పేదలకు సంక్షేమ పథకాలను అందించి జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబంలోనూ సొంత మనిషిగా నిలిచిపోయారని, జనమంతా ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభంజనం కొనసాగుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి మండలం రేబాక గ్రామంలో ఆదివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందజేసి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలందని వారు తమ సమస్యలను మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకురాగా వచ్చేనెలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామని అందులో అర్హులందరికీ పథకాలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నాయకులు మంత్రి అమర్నాధుని కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన అగ్రిగోల్డ్ బాధితులకు సుమారు 60 కోట్ల రూపాయలు రావాలని వారు తెలియజేశారు. దీనిపై తాను ప్రభుత్వంతో మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీలో ధోబి ఖానా నిర్మించాలని కోరారు. అవసరమైన స్థలాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. అలాగే మంత్రి శ్రీనివాసరావు అనే వికలాంగుడని చూసిన మంత్రి అమర్నాథ్ అతనికి బ్యాటరీ వాహనం ఇవ్వాలని ఆదేశించారు. కాగా ఆదివారం నాటి గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమానికి 1, 14 క్లస్టర్ కు సంబంధించిన వాలంటీర్లు హాజరు కాకపోవడం పట్ల మంత్రి అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు భీశెట్టి సత్యవతి, అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు, రేబాక సర్పంచ్ మార్టూరు సన్యాసమ్మ, ఎంపీటీసీ మంత్రి సత్యనారాయణ పాల్గొన్నారు.

మోడీ పాలనపై ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - పద్మనాభం: ప్రధాని మోడీ 9 సంవత్సరాల సేవా సుపరిపాలన గూర్చి పద్మనాభం గ్రామంలో అనంత పద్మనాభ స్వామి కోవెల రోడ్డు నందు ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి మహిళలను కలిసి వారికి ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన మహిళ పోషణ అభయాన్, మాతృ వందన యోజన, ఉజ్వల భారత్ తదితరాలపై ప్రజలకు వివరించారు. భారతీయ జనతా పార్టీ వైద్య విభాగము ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ రుపాకుల రవికుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మండల బిజెపి అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పాలూరి కృష్ణారావు, యువమోర్చా అధ్యక్షుడు హంస మహేష్, యువమోర్చా ప్రతినిధి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస: ప్రధానిగా మోడీ అధికారం చేపట్టి 9 సం. లు పూర్తి అయిన సందర్భంగా భీమిలి అర్బన్ మండల అధ్యక్షురాలు కంటుభుక్త సునీత ఆధ్వర్యంలో గృహ సంపర్క్‌లో భాగంగా భీమిలి 3వ డివిజన్‌లో ఇంటింటికి వెళ్ళి

ప్రచారం చేపట్టారు. పేదలకు ప్రధాన మంత్రి అవాస్ యోజన ద్వారా రాష్ట్రంలో 23 లక్షల ఇళ్ళను మంజూరు చేసిందని, కరోనా సమయంలో 2.68 కోట్ల పేదలకు గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద 28.5 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను ఉచితంగా అందించిందని, తదితర సంక్షేమాల వివరించారు. ఈ కార్యక్రమంలో భీమి లి నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు, మండల ఉపాధ్యక్షులు అప్పికొండ ఆదినారాయణ, పోలుబోతు విజయ, ఎస్సీ మొర్చా అధ్యక్షుడు చెన్నా రాము, డొకర లక్ష్మి, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

IN THE HONORABLE COURT OF THE III ADD SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P.120/2021 In O.S. 1146/2015
Between:
S.Madhava Raju & another
D.Hrs/Plaintiffs
And:
U.Appala Raju & others
J.Drs/Defendants
NOTICE
To
1) J.Dr/Defendant No. R9
Smt. Uppala Eswaramma W/o Late U.Appala Raju, Door No.38-4-85, Maharani Veedhi, Ward No. 40, Marripalem, Visakhapatnam- 530008.
2) J.Dr/Defendant No. R10
Sri. Uppala Siva Prasad S/o Late U.Appala Raju, Door No.38-4-85, Maharani Veedhi, Ward No. 40, Marripalem, Visakhapatnam-530008.
3) J.Dr/Defendant No. R11 Sri. Uppala Kiran Kumar S/o Late U.Appala Raju, Door No.38-4-85, Maharani Veedhi, Ward No. 40, Marripalem, Visakhapatnam- 530008.
Please take notice that the above named D.Hrs have filed E.P. against J.Drs for issue under Order 5 Rule 20 of CPC and the said matter stands posted to 14-8-2023 for your appearance. You are hereby requ ired to appear before the Honorable Court either in person or through duly instructed Advocate on 14-8-2023 at 10.30 A.M to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
D.V.S.S.A.N Ramalinga.Raju
Advocate,Visakhapatnam.
Cell: 9573974636

రావాడలో యధేచ్ఛగా ఆక్రమణలు

విశాలాంధ్ర - పరవాడ; పరవాడ మండలం రావాడ రెవెన్యూలో ఆక్రమణల పర్వం యధేచ్ఛగా సాగుతోంది. అదికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ఆక్రమణలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నా అడిగేవారే కరువయ్యారు. పిర్యాదులు చేస్తున్నా ఆపేవారూకనబడలేదు. కొందరు నాయకుల అండదండలతో అక్రమార్కులు ప్రభుత్వ భూములను చెరబడుతున్నారు. ఓపక్క మోటూరువానిపాలెంలోని కొండను ఆక్రమణలు కప్పేసాయి. కొండను చదును చేపి అక్రమార్కులు దర్జాగా అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారు. మరో పక్క గొల్లగరువు సమీపంలో 383 సర్వేనెంబర్‌లోని గెడ్డ కనుమరుగవుతోంది. సుమారు అరెకరా మేర ఆక్రమించి పాకలు, షెడ్లు వేసేందుకు సిద్ధం చేసారు. గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును సైతం మాయం చేసేసారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు అటువైపు చూడకపోవడం అనేక విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పంధించి రావాడ రెవెన్యూలో జరుగుతున్న అక్రమణలపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

గిరిజన యువతి అదృశ్యం

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని మారుమూల పంచాయతీ అయిన కుడుముసారి పంచాయతీ కేంద్రానికి చెందిన మర్రి సొప్పయి అనే గిరిజన యువతి అదృశ్యమైన ఘటనపై చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. స్థానిక ఎస్ఐ అరుణ్ కిరణ్ అందించిన వివరాలు ప్రకారం కుడుము సారి గ్రామానికి చెందిన సొప్పయి ఇంట్లో కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాలతో పాటు, తమ బంధువుల గ్రామాలలోనూ వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో ఆమె తండ్రి మర్రి వీరయ్య చింతపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో చింతపల్లి ఎస్సై అరుణ్ కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడంతో పాటు, అదృశ్యమైన యువతి ఆచూకీ కోసం నిఘా ఏర్పాటు చేయడమే గాక, పోలీస్ సిబ్బందితో అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు ముమ్మరం చేసినట్లు ఎస్సై అరుణ్ కిరణ్ తెలిపారు. మర్రి సొప్పయి ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే 9440904239, 9440904238 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర - దేవీపట్నం: రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి విద్యుత్ స్తంభం విరిగి ఇంటిపై పడటంతో పెను ప్రమాదం తప్పింది. దేవీపట్నం మండలం పెద రమణయ్య పేట గ్రామంలో కొమరం చెల్లన్న దొర వద్ద ఉన్న ఇంటిపై విద్యుత్ స్తంభం విరిగి పడింది. ఇల్లు పాక్షికంగా దెబ్బ తినటం తప్ప ప్రమాదమేమి జరగలేదు. ప్రభుత్వం వారు స్పందించి పాక్షికంగా దెబ్బ తిన్న ఇంటికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుర్రం శ్రీను, వాసు దొర, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతి చెందిన కార్మిక కుటుంబానికి న్యాయం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పిట్ల సూర్రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్యర్యంలో ఆదివారం 2వ రోజు ధర్నా కొనసాగింది. సూర్రెడ్డి వయసు 26 , స్ట్రీట్ లైటింగ్ కాంట్రాక్టర్ వద్ద పనులు చేస్తుండగా బిర్లా జంక్షన్ , బృందావనం పార్కు వద్ద పనిచేస్తుండగా కరెంట్ షాక్ కొట్టి అదే ప్రదేశంలో శనివారం సాయంత్రం మరణించారు. అయినా ఇప్పటివరకూ, కాంట్రాక్టర్ కానీ జి వి ఎం సి యూజమన్యం కానీ స్పందించలేదని ఈ సందర్భంగా జి వి ఎం సి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్ష లు ఉపాధ్యక్షులు, టి నూకరాజు, శీర రమణలు అన్నారు. చనిపోయిన కార్మికుడి కుటుంబానికి 50లక్షలు, కార్మికుని, తల్లికి, లేదా,అక్కకి ఇద్దరిలో ఒకరికి ఒక ఉద్యోగం,ఒకఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి జె నాయుడు, ఈ ఆదినారాయణ, యస్ నాగేంద్ర, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మోడీ పాలనపై ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలంలోని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా అర్బన్ హౌసింగ్ మొదలుపెట్టి నేటికీ ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను అనుసరించి మండలంలో ఆనందపురం గ్రామపంచాయతీలో ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులందరూ కూడా సంబరాలు జరుపుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ టి. లోకనాథం, వర్క్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రసాద్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ జి .రమ్య, వైసిపి నాయకులు చందక. సూరిబాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వీఆర్పీ మృతి

విశాలాంధ్ర - కొయ్యూరు: రాజేంద్రపాలెం పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ -2 ఇంకా పనిచేస్తున్న వెంకటలక్ష్మి శనివారం అర్ధరాత్రి ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందింది. ఉపాధి హామీ పథక ఫీల్డ్ అసిస్టెంట్ -2 గా పని చేస్తున్న మండలంలోని సోలాబు గ్రామానికి చెందిన పొటుకూరు వెంకటలక్ష్మి శనివారం అర్ధరాత్రి అకస్మాత్తుగా అస్వస్థతకు గురై మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. పసిబిడ్డ పాలకు ఏడుస్తున్న ఆమె లేవకపోవడంతో కుటుంబీకులు లేపే ప్రయత్నం చేయగా వెంకటలక్ష్మి అపస్మారక స్థితిలో ఉండటాన్ని గుర్తించి హుటాహుటిన రాజేంద్రపాలెం పిహెచ్సి కు తరలించారు. ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్య సిబ్బంది తెలిపినట్లు భర్త చిన్నబ్బాయి తెలిపాడు. రాత్రి భోజనం చేసి పడుకున్న వెంకటలక్ష్మి అకస్మాత్తుగా మృతి చెందడం కలచివేస్తోందని భర్త చిన్నబ్బాయి కుటుంబీకులు వినిపిస్తున్న తీరు చూపరులను కలచివేసింది. వీఆర్పీ ఆకస్మిక మృతి పట్ల ఏపీవో రాజు ఉపాధి హామీ పథక సిబ్బంది విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. 45 రోజుల క్రితం పండంటి బిడ్డకు జన్మనిచ్చిన వెంకటలక్ష్మి ఆకస్మిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

రెండు ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలంలో తూటిపాల గ్రామంలో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకుని కేసులు నమోదు చేశామని మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా అనుమతులు లేకుండా ఇసుకని తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

నేడు పీవీ చలపతిరావు జయంతి

విశాలాంధ్ర - గాజువాక: భారతీయ జనతా పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ దివంగత నేత పి వి చలపతిరావు జయంతి సందర్భంగా సోమవారం ఆంధ్రా యూనివర్శిటీ వైవియస్ మూర్తి ఆడిటోరియం లో, గోపాలరావు ఠాకూర్ స్మారక సమితి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్ ఆధ్వర్యంలో ముఖ్యనాయకుల సమక్షంలో గోపాలరావు ఠాకూర్ స్మారక ఉపన్యాసం, స్వర్గీయ పి వి చలపతిరావు జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, నేటికీ ఎమెర్జెన్సీ ప్రకటించి 48 సంవత్సరాలు అవుతుండటంతో, అదే రోజు చలపతిరావు జయంతి కావడం వలన సదస్సు ద్వారా ప్రజలకు అన్ని విషయాలు తెలియ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తునట్లుగా నిర్వహణ కమిటి ఆ ప్రకటనలో తెలియజేసింది.

బోగుండమ్మ అమ్మవారి ఆలయానికి విరాళం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని గొప్పురు గ్రామంలో బోగుండమ్మ అమ్మవారి పండగ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు అమ్మవారిని దర్శించుకుని పదివేల రూపాయలు విరాళం కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వీరభద్రపేట నుండి గొప్పురుకు సరైన రోడ్డు త్రాగునీరు సదుపాయం లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తొలిప్రాధాన్యతలో తమ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చామన్నారు. ఈకార్యక్రమంలో సింగారపు పైడితల్లి, బద్ద సత్తిబాబు, సింగారపు శివ, సింగారపు నాగరాజు, మాజీ సర్పంచ్ సబ్బవరపు గంగనాయుడు, మాజీ ఎంపిటిసి కన్నూరు లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ స్మృతి భవనం పేరు కొనసాగించాలి

విశాలాంధ్ర - పెందుర్తి: రాజీవ్ గాంధీ స్మృతి భవనం పేరు మార్పునకు ప్రతిపాదించడం దారుణమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీఉల్లా ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం ఆ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా ఈనెల 26న సోమవారం ఉదయం 9 గంటలకు జీవీఎంసీ ప్రధాన ద్వారం వద్ద కాంగ్రెస్ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నిర్ణయించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల ప్రతినిధులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని షఫీఉల్లా పిలుపునిచ్చారు.

భవిష్యత్తు మనదే: జనసైనికుడు శ్రీకాంత్

విశాలాంధ్ర - పెందుర్తి: ఏపీలో భవిష్యత్తు రాజకీయాలు జనసేన పార్టీ చుట్టూనే తిరుగుతాయని ఆ పార్టీ సీనియర్ నాయకుడు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ స్పష్టం చేశారు. 88 వ వార్డ్, జనసేన పార్టీ బలోపేతం దిశగా, భవిష్యత్ కార్యచరణ కోసం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులతో దువ్వాడ జనసేన పార్టీ కార్యాలయంలో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రేణులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ వార్డులో ప్రతి గ్రామంలో కొత్త ఓటర్లు నమోదు ప్రక్రియ తొలగించబడిన ఓటర్లు పునరుద్ధరణ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. రాబోయే రోజుల్లో 88 వ వార్డులో విస్తృత స్థాయిలో జనసేన పార్టీ సమావేశం ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తనుబుద్ధి రామారావు, సిరస పిల్ల అప్పారావు, చిన్నారావు,మురళి, రాజు, ప్రసాద్, గోపి, అభి, భాను, సర్వ సిద్దిరాజు, తేజ, గౌతమ్, మరియు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పిఎంఏవై ఇళ్ల లబ్ధిదారుల సంబరాలు

విశాలాంధ్ర - పెందుర్తి: ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) పథకంలో ఇల్లు నిర్మించుకున్న మండలంలోని జెర్రిపోతుల పాలెం గ్రామస్తులు సంబరాలు జరుపుకున్నారు. దాదాపు 100 కుటుంబాలు ఎనిమిదేళ్ల క్రితం పీఎంఏవై పథకం కింద ఇళ్లు నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఉత్సవాలు జరుపుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ పిఎంఏవై పథకం కింద ఇల్లు మంజూరు కావడం తమ జీవితానికి భరోసా ఇచ్చిందని, అందరం సంతోషంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ దీపక్, వర్క్ ఇన్స్పెక్టర్ నారాయణరావు, హౌసింగ్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతు సంఘం సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లిలో సోమవారం జరగనున్న కౌలు రైతుల సదస్సును జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు కోరారు. ఈ సందర్భంగా ఆదివారం అనుబంధ ప్రజా సంఘాలు తో కలసి కౌలు రైతుల సమస్యల పై కరపత్రాన్ని విదుదల చేశారు. అనంతరం రెడ్డిపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో కౌలు ఇబ్బందులకు గురవుతున్నను, కనీసం గుర్తింపు కార్డులు ఇవ్వకుండా ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా కల్పించాలని పంట భీమా ఇవ్వాలని, విత్తనాలు పురుగుల మందుల పై సబ్సిడీ కల్పించాలని డిమాండ్ చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ భూములను కౌలుకు చేస్తున్న రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కింద రుణాలు మంజూరు చేయాలని కోరారు. కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడానికి రైతులందరూ సోమవారం జరగబోయే సదస్సుకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రావాడ వరహాలు, జొన్నవాడ అప్పలనాయుడు,రెడ్డి శ్రీరామమూర్తి, వరహాలు మరియు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై బ్రహ్మకుమారిస్ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పరిసరాల పరిశుభ్రతను కూడా పాటిస్తే ఆహ్లాద కరమైన వాతావరణంతో మన విశాఖ నగరం మంచి పర్యావరణం తో విశాఖ నగరం ఇతర నగరాలకు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని విశాఖపట్నం బ్రహ్మకుమారీస్ కేంద్రం నిర్వాహకురాలు బి కె శివలీల సిస్టర్ పేర్కొన్నారు. ఆదివారం బీచ్ లో గల కోకో ఎరీనా ప్రాంతంలో జీవీఎంసీ రూపొందించిన ఎకో వైజాగ్ కార్య క్రమాలపై తన తోటి బ్రహ్మకుమారీ లకు ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముందుగా శివ లీల సిస్టర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో ప్రజలకు మంచి ఆరోగ్య కరమైన వాతావరణాన్ని పర్యా వరణ పరిరక్షణను కల్పించేందుకు జీవీఎంసీ ప్రతిష్టాత్మకమైన ఎకో వైజాగ్ అనే బృహత్తర కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం చాలా ఆనందదాయకమన్నారు. ఎకో వైజాగ్ క్యాంపెయిన్ లో ఎకోక్లీన్, ఎకోగ్రీన్,ఎకోబ్లూ,ఎకో జీరో ప్లాస్టిక్, ఎకోజీరో పొల్యూషన్ అనే అంశాల తో ప్రజల్లో జీవీఎంసీ అవగాహన కార్యక్రమాలు చేపడుతూ జరుగ నున్న 2023 స్వచ్ఛ సర్వేక్షన్ లో దేశంలోనే మన విశాఖ నగరం ప్రథమ స్థానం పొందుటకు జీవీఎంసీ కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటిలో పరిసరాల్లో పరిశుభ్రతను పాటిస్తూ పచ్చదనాన్ని పెంపొందిం చుటకు సహకరిస్తూ ఇంకుడు గుంతలు నిర్మించడం ద్వారా వర్షపు నీటిని ఆదా చేసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి చెప్పి ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగిస్తూ సైకిళ్లను విద్యుత్ వాహనాలను ఉపయోగించడం వలన నగరంలో కాలుష్యాన్ని అరికట్టవచ్చని తద్వారా విశాఖ నగరం పరిపూర్ణ పరిశుభ్ర నగరంగా ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందనన్నారు. 2023 స్వచ్ఛ సర్వేక్షన్ లో సర్వే బృందం విశాఖ నగర పరి శుభ్రత,వ్యర్థాల సేకరణ తదితర పౌజాభిప్రాయ సేకరణలో అడిగే ప్రశ్నలకు తమ అమూల్యమైన సమాధానాలు తెలియపరచి విశాఖ నగరాన్ని మన దేశంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఈ విషయమై బ్రహ్మకుమారీలు పూర్తి సహాయ సహకారాలు జీవీఎంసీకు అందిం చాలని శివ లీల సిస్టర్ విజ్ఞప్తి చేశారు.

అధ్యాపకులను తక్షణమే రెన్యూవల్ చేయాలి

విశాలాంధ్ర - చింతపల్లి: అల్లూరి జిల్లా ఏజెన్సీ 11 మండలాల్లో, ఉమ్మడి విశాఖ జిల్లాలో గత తొమ్మిదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ పాఠశాలలు, కళాశాలలలో 2022 నోటిఫికేషన్ ఇచ్చారు. అప్పుడు కూడా సర్టిఫికెట్లు వెరిఫికేషన్, మెరిట్ లిస్టు, పర్సంటేజ్ , జిల్లా కలెక్టర్, డీఈవో సబ్జెక్ట్ నిపుణుల ముందు డెమో ద్వారా ఎంపికైనటువంటి గత తొమ్మిదేళ్లుగా కస్తూర్బా గాంధీ పాఠశాలలు, కళాశాలలో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులు, అతిధి అధ్యాపకులను రెన్యూవల్ చేసి ,తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా కస్తూర్బా గాంధీ పాఠశాలలు, కళాశాలలలో అతిధి అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న అనుభవం ఉన్న ఉపాధ్యా యులను రెన్యూవల్ చేయకుండా, కొత్త నోటిఫికేషన్ ఇచ్చి కొత్తవారికి రిక్రూట్మెంట్ చేయడం మంచి పద్ధతి కాదని,. తక్షణమే ఆ విధానాన్ని విరమించుకోవాలని, ఏజెన్సీ 11 మండలాలలో కస్తూర్బా గాంధీ పాఠశాలలు, కళాశాలలలో పనిచేస్తున్న 40 మంది ఉద్యోగులను తక్షణమే విధులలోకి తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని,. కొత్త నోటిఫికేషన్ ద్వారా సర్టిఫికెట్లు వెరిఫికేషన్ , డెమో ద్వారా ఖాళీగా ఉన్న అధ్యాపకుల ఖాళీలు మాత్రమే భర్తీ చేయాలి తప్ప. ప్రస్తుతం పని చేస్తున్నటువంటి అధ్యాపకులను తొలగించే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, గతంలో అనుభవం ఉన్న ఉద్యోగులను సిఆర్టిలుగా మరియు పిజిటి లుగా నియమించి, మిగిలిన ఖాళీలలో ఫ్యాకల్టీలను, అతిధి అధ్యాపకులు (గెస్ట్ ఫ్యాకల్టీ) గా కొత్త రిక్రూట్మెంట్లు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరుకున్న వివి ప్యాట్స్



విశాలాంధ్ర బ్యూరో- పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాకు సుమారు 3100 ఎన్నికల వివి ప్యాట్స్ ఆదివారం చేరుకున్నాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఉప కలెక్టర్ వివిఎస్ శర్మ, పాడేరు మండల తహశీల్దార్ త్రినాధ రావు నాయుడు మూడు రోజుల క్రితం బెంగళూరు లో గల భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీ నుండి 3100 వి.వి ప్యాట్లను మూడు కంటైనర్లలో అత్యంత భద్రత మధ్య జిల్లా ప్రధాన కేంద్రం పాడేరుకు తీసుకు వచ్చారు. ఉదయం పాడేరు చేరుకున్న వివి ప్యాట్లను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గల ఈవీఎం వేర్ హౌస్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సంయుక్త కలెక్టర్ జె శివ శ్రీనివాసు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పర్యవేక్షణలో వివి ప్యాట్లను కట్టు దిట్టమైన భద్రతతో జాగ్రత్త పరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ వివి ప్యాట్లకు 24 గంటలు భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించారు. సీసీ కెమెరాలు 24 గంటలు పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. అగ్ని ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, జెసి తోపాటు ప్రత్యేక ఉప కలెక్టర్ వివిఎస్ శర్మ, తహసిల్దార్ త్రినాధ రావు నాయుడు, బిజెపి, బీఎస్పీ, ఐఎన్ సి, సిపిఐ, సిపిఎం, వైఎస్ఆర్సిపి, టిడిపి పార్టీల ప్రతినిధులు కె రాఘవేంద్రరావు, ఎం పండన్న, వి కృష్ణారావు, జె రాజబాబు, వి దాసు, ఎస్ మంగన్న దొర, బి జ్యోతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దారకొండ వారపు సంతలో ముమ్మర తనిఖీలు

విశాలాంధ్ర - సీలేరు: జికెవీధి మండలం ధారకొండ వారపు సంతలో పోలీసులు ఆదివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. జీకేవీది సీఐ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సాయుధ పోలీసు బృందాలు, డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానితులును తనిఖీ చేసి వారి వద్ద ఆధార్ కార్డులు చూసి సరిచూసుకుని విడిచిపెట్టారు. వాహనాలు, ద్విచక్రవాహనాలను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి విడిచిబెట్టారు. ఈ సందర్భంగా సీఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులను ఆశ్రయం కల్పించవద్దని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అటువంటి చర్యలు చేపట్టే వారి వివరాలు పోలీసులకు తెలియజేయాలని, అదేవిధంగా అనుమానిత వ్యక్తులు వస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

చరవాణి, అంతర్జాల సంకేతాలందక అవస్థలు

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని మారుమూల పంచాయతీ అయిన బలపం పంచాయతీలో చరవాణి, అంతర్జాల సంకేతాలు అందక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జగనన్న సురక్ష సర్వే చేయడానికి సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్‌లు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావని బలపం సర్పంచ్. కొర్రా రమేష్ నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక ఈ ఓ పీ ఆర్ డీ కొరు ప్రోలు. శ్రీనివాస్ తో కలిసి పంచాయతీ లో అంతంత మాత్రంగా సంకేతాలు అందే ఎర్ర గుప్ప వద్ద సంకేతాల కోసం సచివాలయ ఉద్యోగులూ, వాలంటీర్ లు లబ్ధిదారులతో కలసి పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ నాయుడు మాట్లాడుతూ తన పంచాయతీ పరిధిలో గల అన్ని గ్రామాలలో చరవాణి, అంతర్జాల సంకేతాలు అందక లబ్ధిదారులతో పాటు వాలంటీర్ లు, సచివాలయం ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సంకేతాల కొరకు ప్రతి ఒక్కరూ పది నుంచి పదిహేను కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎర్ర గుప్ప రావలసిన పరిస్థితులు న్నాయని, ఈ పరిస్థితుల వలన శీతాకాలం, వేసవి కాలంలో అంతంత మాత్రంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రస్తుత వర్షాకాలంలో మరిన్ని ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉందని దీనికి తోడు సంకేతాలు అంది ప్రాంతానికి వచ్చేందుకు పలు గ్రామాల గిరిజనులు వాగులు దాటవలసిన పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి క్లిష్ట తర పరిస్థితులలో మారుమూల పంచాయతీలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి చిన్నం నాయుడు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, అధిక సంఖ్యలో సంక్షేమ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆధునిక హంగులతో శ్రీ సూర్య ఐకానిక్ డెంటల్ క్లినిక్

విశాలాంధ్ర - మధురవాడ : శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడలో అత్యంత ఆధునిక సదుపాయాలతో శ్రీ సూర్య ఐకానిక్ దంత వైద్యశాలను ఆదివారం ప్రారం భించిన అతిధులు నెలకొలిపిన వారిని అభినం దించారు. గ్రేటర్ విశాఖ ఎనిమిదవ వార్డ్ మిథిలా పురి వుడా కాలనీ రోడ్ వికలాంగూల కోలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి రోడ్డులో ఆదివారం ఈ అధునాతన దంతవైద్యశాల ప్రారంభమైంది. వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ అంగవర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ వేడుకలకు మాజీమంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, విశాఖ డైరీ చైర్మన్ రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ , తదితర ప్రముఖులు హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండి పి నాగమణి , హాస్పిటల్ చైర్మన్ ఏవి సురేష్, వైయస్సార్సీపి రాష్ట్ర ఐటీ వింగ్ కార్యదర్శి కొల్లి నూక రెడ్డి ,ఎనిమిదో వార్డ్ వైకాపా పార్టీ ఇంచార్జ్ రామ్మోహన్ రావు , ఏడవ వార్డ్ అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. హాస్పిటల్ ఎండి, చైర్మన్ లైన సురేష్, నాగమణిలను వారు అభినందించారు.

తప్పిపోయిన వృద్ధురాలు అప్పగింత

విశాలాంధ్ర - కొయ్యూరు : తిరుపతి దైవదర్శనానికి వెళ్లి తప్పిపోయిన వృద్ధురాలని పోలీసులు క్షేమంగా కుటుంబీకులకు అప్పగించారు. ఈ మేరకు కొయ్యూరు ఎస్సై రాజారావు అందజేసిన వివరాల ప్రకారం మండలంలోని వలసంపేట గ్రామానికి చెందిన సద్దాల లక్ష్మమ్మ కుటుంబీకులతో కలిసి తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్ళింది. దర్శనానంతరం ఈనెల 18న లక్ష్మమ్మ తప్పిపోవడంతో కుటుంబీకుల ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న కొయ్యూరు పోలీసులు సకాలంలో స్పందించి లక్ష్మమ్మ ఆచూకీకై చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు సింగరాయకొండ పోలీసుల సహకారంతో లక్ష్మమ్మ ఆచూకీ కనుగొన్నారు. అనంతరం ఆమెను కుటుంబీకులకు క్షేమంగా అప్పగించడంతో పోలీసులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తప్పిపోయిన లక్ష్మమ్మ పోలీసుల సహాయంతో క్షేమంగా ఇంటికి చేరడంతో కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేస్తూ పూర్తి సహాయ సహకారాలు అందించిన కొయ్యూరు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

త్రాగునీటి కుళాయిలు ప్రారంభం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం గ్రామం బేడ బుడగ జంగాల కాలనీలో నూతన నీటి కొళాయిలను అనందపురం గ్రామ సర్పంచ్ చందక లక్ష్మీ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. బుడగ జంగాల కాలనీలో చాలా రోజుల నుంచి నీటి సమస్యతో ఆ కాలనీ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నీటి సమస్యను సర్పంచ్ గారికి తెలియచేసిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కారం చేసారు. కాలనీ ప్రజలు సర్పంచ్ గారికి, కాలనీ ప్రజలుగ్రామ నాయకులకు ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షిణగం పెద రామారావు , షిణగం చిన రామారావు, శంకర్, మేడిశెట్టి రాంజీ, స్కూల్ ఛైర్మెన్ చందక అప్పలనాయుడు, సూర్యం, అరుణ, తదితర నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

సి మాట్స్ ఇంజనీరింగ్ విభాగానికి ఎన్‌బీఏ అక్రిడిటేషన్ గుర్తింపు

విశాలాంధ్ర -విశాఖ సిటీ: సవీత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ (సిమాట్స్ డీమ్డ్ యూనివర్శిటీ)కి చెందిన ప్రతిష్టాత్మక ఇంజినీరింగ్ సంస్థ సి మ్యాట్స్ ఇంజినీరింగ్ తన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సిఎస్ ఈ) మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్ బీఏ) నుండి అక్రిడిటేషన్‌ను పొందిది. ఎన్ బీ ఏ అక్రిడిటేషన్ అనేది సి మాట్స్ నాణ్యమైన విద్యను అందించడంలో ఇంజినీరింగ్ యొక్క నిబద్ధతకు మరియు అకడమిక్ ఎక్సలెన్స్‌ను పెంపొందించడానికి దాని నిరంతర ప్రయత్నాలకు నిదర్శనం. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్త సంస్థ ఎన్ బీ ఏ ఈ అక్రిడిటేషన్ ప్రక్రియలో పాఠ్యాంశాలు, అధ్యాపకులు, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సహాయ సేవలు మరియు పరిశ్రమల సహకారాల సమగ్ర మూల్యాంకనం ఉంటుంది.

మోదీ తొమ్మిది సంవత్సరాల పాలనపై ప్రచారం

విశాలాంధ్ర - జికెవీధి: భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొమ్మిది సంవత్సారాల సుపరిపాలన, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఇంటింటి బీజేపీ కార్యక్రమం జికెవీధి మండలం ఆర్వీనగర్, జికెవీధి-1, జికెవీధి-2, దారకొండ, దుప్పులవాడ, సీలేరు, సప్పర్ల, కొంగపాకల గ్రామాల్లో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించి కేంద్ర పథకాలను వివరించారు. ఈ సందర్భంగా బిజెపి పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు మాట్లాడుతూ లి పేదలకు పక్కా ఇల్లు 21 లక్షల ఇళ్లు మంజూరు చేశారని, 2 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నారన్నారు. అలాగే పిఎం కిసాన్ నిధి, రాష్ట్రంలో 21 ఏకలవ్య పాఠశాలలు నిర్మించారని, రాజమండ్రి నుండి విజయనగరం వరకు జాతీయ రహదారులు నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాడేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పండా ఈశ్వరరావు, జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ పోటుకూరి శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యుడు గెమ్మెలి త్రినాథ్, మండల కార్యదర్శి కొర్రా లక్ష్మి, మండల కార్యవర్గ సభ్యుడు గడుతూరి రజ్ కోటి, మండల ప్రధాన కార్యదర్శి తగ్గి వీర భద్రం, మండల యువ కిసాన్ మోర్చా బౌడు సతీష్‌దొర, కుముదు మోదీ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ నుండి జనసేనలోకి చేరికలు

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ మండలం ఏఎల్ పురం గ్రామంలోని వైసిపి పార్టీకి చెందిన దుంగల రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సమక్షంలో పది మంది జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర పార్టీలో చేరిన దుంగల రమేష్‌తో పాటు మరో పది మందికి జనసేన కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆదేశాలకు ఆకర్షితులై రోజురోజుకు జనసేన పార్టీలో చేరికలు పెరుగుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జనసేన పార్టీ బలం పుంజుకుందన్నారు. పార్టీలో చేరిన వారు రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపు కోసం, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేందుకు శాయశక్తులా కృషి చేయాలన్నారు. అలాగే జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కేడిపేట ఉ ప సర్పంచ్ దుంపల పైడి సహ దేవుడు, దుంపలపూడి శివ, పాతాళ శివ, రేగుబల్ల శివ, సలా దుల ప్రసాద్ బాబు, దుంపలపూడి వంశీ, ఏనుగుల నాగేంద్ర, ఈర్లు చిన్నిదుంపలపూడి శివతదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలో ఆదివారం పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. చింతపల్లి, నర్సీపట్నం ప్రధాన రహదారిలోని పెద్దగెడ్డ గ్రామ సమీపంలో స్థానిక సబ్ డివిజనల్ ఏ ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు సీఐ రమేష్ పర్యవేక్షణలో ఎస్సై అరుణ్ కిరణ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానిత వాహనాలనే గాక, వ్యక్తులను సైతం క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రశ్నించి విడిచిపెట్టారు. అనంతరం ఎస్సై అరుణ్ కిరణ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలలో ప్రయాణించే ప్రయాణికులు విధిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ద్విచక్ర వాహనాలలో ప్రయాణించే ప్రయాణికుల నుంచి ఆధార్ కార్డు తో పాటు వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి, వివరాలు నమోదు చేసుకొని విడిచి పెడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దారాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న డిటి

విశాలాంధ్ర - సీలేరు: జికెవీధి మండలం దారకొండ దారాలమ్మ అమ్మవారిని మండల డిప్యూటీ తహశీల్దార్ వి.కుమార్‌స్వామి ఆదివారం దర్శించుకున్నారు. డిటిగా బాధ్యతలు చేపట్టిన ఆయన మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధారాలమ్మ అమ్మవారి ఆలయానికి వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. మండలంలో అన్ని వర్గాల వారికి రెవెన్యూ సేవలు అందేలా తాను కృషి చేస్తానని ఆయనన్నారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మహదేవ్, కామేశ్వరరావులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - తగరపువలస: తాటితూరు గ్రామ సచివాలయం వద్ద హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 300 మందికి పరీక్షలు చేసి వాళ్లకి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ పల్లంటి శ్యామ్, కనకల వెంకట అప్పలనాయుడు, హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

కాయిన్స్ గేమ్ ఆడుతున్న 11 మంది అరెస్టు

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం తూటిపాల గ్రామంలో కాయిన్స్ గేమ్ ఆడుతున్న 11 మందిపై కేసు నమోదు చేసినట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. వీరితో పాటు 11 ద్విచక్ర వాహనాలు, రూ.25120 నగదు స్వాదీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

సొసైటీ రైతులను ఆదుకోవడమే పీఏసీఎస్ లక్ష్యం

విశాలాంధ్ర - కొయ్యూరు : రైతు సంక్షేమమే ధ్యేయమని కొయ్యూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) చైర్మన్ సుమర్ల సూరిబాబు పేర్కొన్నారు. ఇటీవల మృతి చెందిన మండలంలోని చింతవానిపాలెం గ్రామానికి చెందిన శెట్టి బాలరాజు కుటుంబానికి మంజూరైన బీమా చెక్కును మృతుని భార్య సుభద్రకు సూరిబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో సభ్యత్వం కలిగిన రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ బ్యాంకు పని చేస్తుందన్నారు. సొసైటీ ఖాతాదారులైన రైతులను అన్ని విధాల ఆదుకునే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తమ ఖాతాదారుడైన మృతుడు బాలరాజు కు తమ బ్యాంకు తరపున మంజూరైన 30 వేల రూపాయల బీమా చెక్కును అతని కుటుంబీకులకు అందజేయడం జరిగిందన్నారు. సొసైటీ సేవలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ కార్యదర్శి సత్యనారాయణ సిబ్బంది మృతుని కుటుంబీకులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు సీలేరు నైట్ హాల్ట్ బస్సు పునరుద్ధరణ



విశాలాంధ్ర - సీలేరు: సీలేరు నైట్ హాల్ట్ బస్సును ఆదివారం నుంచి పునరుద్ధరిస్తున్నట్లు అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కరోనా సమయంలో రద్దు చేసిన విశాఖ డిపోకు చెందిన సీలేరు నైట్ హాల్ట్ బస్సును సీలేరు ఎంపిటిసి సభ్యులు విల్లా సాంబమూర్తితో పాటు ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజల విన్నపాలను ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టామన్నారు. ఈ క్రమంలో జిల్లా ప్రజారవాణా అధికారి అప్పలరాజు, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ వి.సత్యనారాయణ, డిపో మేనేజర్ గంగాధర్ అంగీకారం తెలిపారన్నారు. దీంతో ఆదివారం నుంచి ఈ సర్వీస్‌ను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజూ ఈ బస్సు విశాఖపట్నం మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లి, జికెవీధి మీదుగా సీలేరుకు రాత్రి 10.30 గంటలకు చేరుతుందన్నారు. సీలేరులో మరుసటి రోజు ఉదయం ఆరు గంటలకు బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటన్నరకు విశాఖపట్నం వెళుతుందన్నారు. ఈ బస్సును సీలేరు, దారకొండ, జికెవీధి ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. కాగా సీలేరు నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించడంపై ఎంపిటిసి విల్లా సాంబమూర్తి హర్షం వ్యక్తం చేశారు.

రక్తదాన శిబిరానికి ఏర్పాట్లు

విశాలాంధ్ర - నర్సీపట్నం: అల్లూరి 125 జయంతి సందర్భంగా జులై 2వ తేదీన అల్లూరి యువ గిరిజన సేవ సంఘం, హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మర్రిపాలెంలో మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించనున్నారు.ఈ రక్త దాన కార్యక్రమం ప్రచారం నిమిత్తం ఆదివారం గదబపాలెం లో కార్యక్రమంనకు హాజరై అక్కడ ఉన్న యూత్ కి కార్యక్రమం ప్రతినిధి మల్లేష్ తెలియజేయటం జరిగింది.. ఈ కార్యక్రమం లో అల్లూరి సేవ సంఘం ప్రతినిధులు టి మల్లేష్, పి నూకరాజు, పి రామరాజు, టీ వర్షిణి పాల్గొని విశ్రుతంగా కరపత్రాలు పంచి తెలియజేసారు.

పోరు కేక మహా పాదయాత్రకు విశేష స్పందన

విశాలాంధ్ర - విఆర్ పురం: ఇంటికో మనిషి.... ఊరుకో బండి ....అనే నినాదంతో పోలవరం మహా పాదయాత్ర ముందుకు సాగుతోంది. పోలవరం నిర్వాసితుల హక్కుల సాధన కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన నెల్లిపాకలో ప్రారంభమైన పోరు కేక మహా పాదయాత్ర ఆరో రోజైన ఆదివారం మండలంలో రామవరంపాడు నుంచి ప్రారంభమైంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, వర్గ సభ్యులు మంతెన సీతారాం పోరు కేక పాదయాత్రకు అగ్రభాగాన నిలిచి పోలవరం నిర్వాసితులను ముందుకు నడిపించారు. ఈ యాత్రలో ఎర్ర జెండాలు రెపరెపలాడాయి. రెడ్ షర్ట్ వాలంటీర్లు రెండు లైన్లుగా నిర్వహించిన కవాతు సుమారు కిలోమీటర్ల దూరం ఓ ప్రవాహంలో ముందుకు కదిలింది. ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గీతాలు కొత్త ఉత్సాహాన్ని రేలా పాటలకు యువత ఉత్సాహంతో ఉప్పొంగి నృత్యాల్లో భాగస్వాములు అయ్యారు. పాదయాత్ర చేరే ప్రతి గ్రామంలోనూ డప్పు కళాకారులు ముందుగా చాటింపు వేయడం ప్రత్యేకతను పాదయాత్ర వస్తుందని తెలుసుకున్న ఆయా గ్రామాల ప్రజలు పూలదండలతోనూ, హారతులతోనూ ఘన స్వాగతం బిందెలతో రోడ్లపైనీళ్లు పోసి ప్రత్యేక ఆహ్వానం తెలుపుతున్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న సభలలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై నాయకుల ప్రసంగాలను ఆలకిస్తున్నారు. గోదావరి వరదల కారణంగా తాము పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ పాదయాత్రకు తమ గోడు విన్నవించుకుంటున్నారు. తుష్టివారిగూడెం గ్రామస్తులు తమకు భూమికి రూ 5 లక్షల పరిహారం రాలేదని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పది లక్షల హామీ అమలకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డి ఫామ్ పట్టాలకు, అటవీ భూమి సాగు పట్టాదారులకు పరిహారం ఇవ్వలేదని కుటుంబ పెద్ద చనిపోతే ఆ కుటుంబ సభ్యులకు ప్యాకేజీ పునరావాసం చెల్లింపులు చేయలేదని పాదయాత్ర ఎదుట ప్రతిపాక గ్రామ సర్పంచి, వైసీపీ మద్దతుదారు, పిట్టా రామారావు పాదయాత్ర బృందానికి స్వాగతం తెలిపి, గ్రామస్తులు తరఫున భూ పరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అడవి వెంకన్నగూడెంలో ఆదివాసి పోరాట యోధులు,

మాజీ ఎమ్మెల్యే కుంజా బుజ్జి స్మారక స్తూపానికి మహా పాదయాత్ర బృందం నివాళు లర్పించింది. అదే గ్రామంలో ఆ పార్టీ నేత బొప్పెన భీమయ్య, కుంజ లాలయ్య, లాలమ్మ మారక స్థూపాలకు నివాళులర్పించారు. సున్నం వారి గూడెంలో ఆదివాసి పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య స్మారక స్థూపానికి పాదయాత్ర బృందం నివాళులర్పించింది. ఈ సందర్భంగా నేతలు చిన్న మట్టి పల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ కారం సిరమయ్య స్మారక స్తూపానికి పాదయాత్ర బృందం నివాళు లర్పించింది. రామవరం లో ప్రారంభమైన పోరు కేక మహా పాదయాత్ర సోములగూడెం మీదుగా లక్ష్మీ నగరం, అడవి వెంకన్నగూడెం, తుష్టి వారి గూడెం, ప్రతిపాక, చింత రేగు పల్లి, కన్నాయిగూడెం, మధ్యాహ్నానికి సున్నం వారి గూడెం చేరుకుంది. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం చిన్నమటపల్లి , పెద్దమటపల్లి, ఉమ్మడివరం, అన్నవరం మీదుగా రాత్రికి రేఖపల్లి చేరుకుంది. పాదయాత్ర ప్రారంభమైన ఆరోజు నాటికి ప్రజా మద్దతు ఘననీయంగా తొలి రోజు 500 మందితో ప్రారంభమైన పాదయాత్ర రేఖపల్లి చేరేసరికి సుమారు వెయ్యి మందికి చేరింది.

క్రైస్తవులపై చంద్రబాబుది కపట ప్రేమ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: క్రైస్తవులపై ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఉత్తుత్తి ప్రేమ చూపిస్తూ ఎన్నికల కోసం జిమ్మిక్కులు చేస్తున్నారని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్ వెస్లీ విమర్శించారు. ఆదివారం విశాఖలోని ఆయన మీడియాతో మాట్లాడుతూ కాలం చెల్లిన నాయకుడు చంద్రబాబు, సెల్ఫిష్, సెల్ఫీ నాయకుడు నారా లోకేష్ క్రైస్తవుల విషయంలో అబద్ధాలు ఆడుతున్నారని మండిపడ్డారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా క్రైస్తవులకు గౌరవ వేతనంగా రూ. 5000 రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనన్నారు. క్రైస్తవులకు అందజేస్తున్న గౌరవ వేతనం రాజ్యాంగ విరుద్ధమని చట్ట విరుద్ధమని తన మనుషుల ద్వారా చంద్రబాబు కోర్టులో కేసు వేసి ఇప్పటికీ అడ్డుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా క్రైస్తవుల పుణ్యక్షేత్రమైన జెరూసలేం వెళ్లే యాత్రికులకు తెలుగుదేశం హయాంలో దారిద్యరేఖకు దిగున ఉన్నవారికి 40 వేలు దారిద్రరేఖకు ఎగువను ఉన్నవారికి 20 వేలు రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరిగిందని, 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ యొక్క సబ్సిడీని దారిద్యరేఖకు దిగువన ఉన్నవారికి 60 వేల రూపాయలు ఎగువన ఉన్నవారికి 30 వేల రూపాయలను పెంచడం జరిగిందన్నారు. భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా క్రైస్తవులకు ప్రత్యేకంగా క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈ ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే ఉన్నదని ఆంధ్రప్రదేశ్ లోనే క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు ఏర్పాటు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎలక్షన్స్ ముందు ఒక రెండు నెలలు మాత్రమే ఒక్క డైరెక్టర్ ను కూడా నియమించకుండా పేరుకి ఒక చైర్మన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ చైర్మన్ ఒక్క రోజు కూడా బోర్డు సమావేశం ఏర్పాటు చేయలేదని ఇది క్రైస్తవుల పట్ల చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో దళిత క్రైస్తవులందరికీ ఎస్సీలతో సమానంగా రిజర్వేషన్ ఇవ్వాలని రిజల్యూషన్ పాస్ చేసి కేంద్రానికి పంపిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఉందని తెలియజేస్తూ నాలుగు రోజుల క్రితం పక్క రాష్ట్రమైన తమిళనాడులో కూడా ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో జగన్ పాలనను అనుసరించి దళిత క్రైస్తవుల పట్ల అక్కడ కూడా అసెంబ్లీలో రిజల్యూషన్ పాస్ చేసి పంపించడం జరిగిందన్నారు. తెలియజేశారు.రామతీర్థాలు, అంతర్వేది సంఘటనలు జరిగినప్పుడు క్రైస్తవుల పట్ల చంద్ర బాబు నాయుడు కించపరుస్తూ మాట్లాడిన మాటలు క్రైస్తవ సమాజం ఎప్పటికీ మరచిపోరని, బలవంతపు మతమార్పిడులు జరుగుతున్నాయని చెప్పి ఒక్క కేసైనా నమోదు అయిందా ఎక్కడైనా మీరు నిరూపించగలరా అని సవాల్ విసిరారు. క్రైస్తవుల పట్ల మీరు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మీకంటే ముందు నుంచి 35 సంవత్సరాలుగా మీ పార్టీలో ఉన్న మీరు నామినేట్ చేసిన నామినేటెడ్ ఎమ్మెల్యే ఫిలిప్స్ తోచర్ గారు మీ పార్టీకి రాజీనామా చేయడం నిజం కాదా, అదేవిధంగా ఆనాటి అన్ని జిల్లాల తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్స్ అధ్యక్షులు అందరూ రాజీనామాలు చేస్తామని చెప్పి గుంటూరులో సమావేశం ఏర్పాటు చేసి మీ మీద తిరుగుబాటు చేయడం నిజం కాదా అని బాబును ఉద్దేశించి ప్రశ్నించారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో క్రైస్తవులందరూ జగన్మోహన్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించారని మరల ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల క్రైస్తవులు ఆకర్షితులయి మరల 2024 ఎలక్షన్స్ లో జగన్మోహన్ రెడ్డి ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ఒక భయంతోనే చంద్రబాబు నాయుడు లోకేష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని,ఇలాంటి నీతిమాలిన రాజకీయాలు మానుకోకపోతే మరల చంద్రబాబు నాయుడుకి 2019వ సంవత్సరంలో పట్టిన గతే పట్టి, రాజకీయ సన్యాసం చేసే పరిస్థితి వస్తుందని అన్నారు.

రానున్న ఎన్నికల్లో మాడుగుల నియోజకవర్గంలో జనసేన పోటీ

విశాలాంధ్ర - వి.మాడుగుల: రానున్న ఎన్నికల్లో పొత్తు ఉన్న లేకపోయినా మాడుగుల అసెంబ్లీ నుంచి జనసేన పోటీ చేయడం ఖాయమని మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం మాడుగులలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జననేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు కార్యకర్తలంతా నడుచుకుంటారని చెప్పారు. క్రమశిక్షణ గల కార్యకర్తలను సంపాదించుకున్న జనసేన పార్టీ ఆయన అడుగుజాడల్లో ముందుకు వెళతామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు ఉంటే ఆ పార్టీతో కలిసి పని చేస్తామని లేదా అధినాయకుడు ఆదేశాల మేరకు ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పారు. కొందరు వారాహి యాత్రపై దుష్ప్రచారాలు చేస్తున్నారని అది మంచి పద్ధతి కాదని చెప్పారు. తమ పార్టీ నిరంతరం గత పది ఏళ్లగా ప్రజల కోసం ప్రజల సంఖ్యానం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతుందని, ప్రజల పక్షాన నిలిచి పోరాడుతుందని, అలాంటి పార్టీకి అడుగడుగునా అడ్డంకులు పెట్టడం సరైంది కాదన్నారు. ఇక పార్టీ తరఫున మాడుగుల నియోజవర్గంలో కూడా రాయపరెడ్డి ఫౌండేషన్ సహకారంతో ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మాడుగుల మండలంలో గల ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు రవాణా సౌకర్యలు చోటుచేసుకున్నప్పుడు ఇబ్బంది పడుతున్నారని, అలాంటి ఒక సంఘటన తనను కలచివేసిందన్నారు. దీంతో జనసేనని పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు మాడుగుల నియోజవర్గంలో ప్రజల సౌకర్యం రెండు అంబులెన్స్‌ను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. ఈనెల 29 నుంచి అవి అందుబాటులోకి వస్తాయని చెబుతూ మాడుగుల, చీడికాడ మండలాలకు ఒక అంబులెన్స్, దేవరాపల్లి, కె.కోటపాడు మండలాలకు మరో అంబులెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇకనుంచి ప్రతి జనసైనికుడు గ్రామ గ్రామాన పార్టీ సిద్ధాంతాలు పవన్‌కళ్యాణ్ ఆశయాలు ప్రచారం చేస్తూ పార్టీ అభివృద్ధికి

నిరంతరం కృషి చేస్తారని ఇందుకు సంబంధించి ఇప్పటికే వార్డులు వారీగా ఇన్‌చార్జ్‌లను నియమిస్తున్నట్టు తెలిపారు. ఏది ఏమైనప్పటికీరానున్న ఎన్నికల్లో మాడుగుల నియోజవర్గంలో జనసేన పోటీ చేయడం ఖాయమని ఇందుకు కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీర మహిళా అదట్లా రాణి, జనసేన నాయకులు రొబ్బా మహేష్, దాసరి అచ్యుతరావు, గుమ్మాల అప్పలనాయుడు, రైతు నూకరాజు, ఎల్లపు రమేష్, శాంతో నూకరాజు, కాలింగ్ వరాహమూర్తి, నాయుడు, గల్లా గణేష్, పడాల బాలకృష్ణ, ఉండూరి మహేష్, బంటు నాగరాజు, టి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల తర్వాతే రోడ్ల విస్తరణ..!

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పోతల ప్రసాద్

విశాలాంధ్ర - నర్సీపట్నం: 2024 ఎన్నికల తర్వాతే నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణ ఉంటుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఆల్ ఇండియా బీసీ అసోసియేషన్ (జ్యోతిబాపూలే) అధ్యక్షుడు బిసి నాయకులు పోతల ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం భవన యాజమానులతో కలిసి నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయితే ఈ రోడ్డు విస్తరణ 100 అడుగులకు కాకుండా 80 అడుగులకు మాత్రమే ఉంటుందన్నారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు మరో రెండు మూడు రోజుల్లో అధికారులకు అందుతాయని చెప్పారు. ఈ విషయమై ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్ వైవి.సుబ్బారెడ్డిని కలవడం జరిగిందన్నారు. అలాగే భవన యాజమానులతో కలిసి రాజ్యసభ సభ్యులు: విజయసాయిరెడ్డిని కలిసి ఇక్కడి పరిస్థితిని వివరించామన్నారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు భవన యాజమానులను భయభ్రాంతులకు గురి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. దీనిపై ఎంతటికైనా వెళతామని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో వైసిపి 175కి 175 స్థానాలు గెలవడం ఖాయమని, అందులో నర్సీపట్నం మొదటి వరుసలో ఉ ంటుందని స్పష్టం చేశారు. వైసిపి అభ్యర్థి ఎవరైనా, వారిని గెలిపించి తీసుకువస్తామని, నర్సీపట్నం వ్యాపారులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి హామీ ఇచ్చారని , రోడ్డు విస్తరణ విషయంలో తీసుకున్న నిర్ణయాలను, పార్టీ అగ్రనేతల ఆదేశాల మేరకు నర్సీపట్నం వచ్చి వెల్లడించడం జరుగుతుందని వివరించారు .

మాయమౌతున్న ముల్లెం జాతి వెదురు

విశాలాంధ్ర - మారేడుమిల్లి: అల్లూరి జిల్లా మారేడిమిల్లి అటవీ ప్రాంతంలో ఎంతో విలువైన ముల్లెం జాతి వెదురు స్మగ్లర్ల కారణంగా నానాటికి అంతరించుకు పోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల అక్రమార్కులైన వెదురు బొంగుల స్మగ్లర్లు అడ్డు అదుపు లేకుండా రెచ్చిపోతున్నారు.మారేడు మిల్లి పరిసర ప్రాంతాల్లో ముల్లెం వెదురు ఎక్కువగా ఉండడంతో స్మగ్లర్లు కన్ను ఇక్కడ వెదురు పై కన్ను పడి ఇష్టా రాజ్యంగా వీటిని రాత్రిపూట నరికించి తమ వాహనాల్లో మైదాన ప్రాంతాలకు తరలించి కాసులు గడిస్తున్నారు, నిరంతరం నిఘా పెట్టాల్సిన అటవీ శాఖధికారులు తెలిసిన కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్టు వ్యాహరిస్తున్నారనే విమర్శలు బహాటంగా విన్పిస్తున్నాయి. పట్టించుకోవాల్సిన అటవీ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.